## పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వం

# ప్రతిపాదిత కోస్తా తీర నియంత్రణ ప్రాంతం (CRZ) సవరణలు, 2010

## భూమిక

పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ కోస్తాతీర నియంత్రణ ప్రాంతం ప్రకటన 2010ను ప్రతిపాదించబోతుంది. ఇందుకుగాను దిగువ సూచించిన విధానాలను, కాలపరిమితులను పాటిస్తోంది.

- ❖ పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లో 'కోస్తా తీర నియంత్రణ ప్రాంతం (CRZ) 2010' చర్చాపత్రం ఉంది. ప్రస్తుతం 'కోస్తా తీర నియంత్రణ ప్రాంతం ప్రకటన 2010' యొక్క ముఖ్య, నూతన అంశాలు మొ॥ ఈ చర్చా పత్రంలో ఉన్నాయి.

- ❖ పై చర్చా పత్రానికి, ప్రతిపాదిత 'పూర్వ ముసాయిదా కోస్తా తీర నియంత్రణ ప్రాంతం (CRZ) 2010' తో సంబంధం ఉంది.

- ❖ చర్చా పత్రం మరియు ప్రతిపాదిత పూర్వ ముసాయిదా CRZ 2010, మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో లభ్యం అయి ఉన్నాయి. (www.envfor.nic.in)

- ❖ చర్చా పత్రం, ప్రతిపాదిత పూర్వ ముసాయిదా CRZ 2010 పై ప్రజలు తమ అభిప్రాయాలను 30-5-2010లోగా తెలియచేయవలసి ఉంది.

- ❖ పై చర్చా పత్రం, ప్రతిపాదిత పూర్వ ముసాయిదా CRZ 2010, హిందీలోను మరియు ఇతర స్థానిక భాషల్లోనూ - గుజరాతీ, మరాఠీ, కన్నడ, మలయాళం, తెలుగు, తమిళం, ఒరియా, బెంగాలీలోనూ - మంత్రిత్వ శాఖ వెబ్‌సైటలో లభ్యం అవుతాయి.

- ❖ పైవాటి విషయాల మీద అభిప్రాయాలను సేకరించిన తరువాత మంత్రిత్వ శాఖ ఈ ముసాయిదాకు తుది రూపం ఇస్తుంది. మరియు న్యాయ మంత్రిత్వ శాఖ నుంచి న్యాయపరమైన ఆమోదాలను పొందుతుంది.

- ❖ ఆ తరవాత పర్యావరణ (పరిరక్షణ) చట్టం 1986 కింద ముసాయిదా CRZ ప్రకటన 2010ను జారీ చేస్తుంది. ఈ ముసాయిదా ప్రకటన జారీ అయిన తేదీ నుంచి 60 రోజుల దాకా సలహాలను, అభ్యంతరాలను ప్రజల నుంచి స్వీకరిస్తుంది.

- ❖ ప్రజల నుంచి వచ్చిన సలహాలను, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటూ CRZ ముసాయిదా ప్రకటన 2010కు తుదిరూపం ఇస్తుంది.

**పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ**

భారత ప్రభుత్వం

# ప్రతిపాదిత కోస్తా తీర నియామవళి ప్రాంతం (CRZ) 2010 పై చర్చాపత్రం

భారత దేశ తీర ప్రాంతం 7,500 కిమీ మేరకు విస్తరించి ఉంది. మనదేశ జనాభాలో సుమారుగా 25% ఈ ప్రాంతంలో నివసిస్తున్నారు. వీరందరూ తీర రేఖకు 50 కి.మీ.లోపే ఉంటున్నారు. వీరిలో సముద్రమే జీవనాధారంగా బతికే పది మిలియన్ల మత్స్యకారులున్నారు.

తీర ప్రాంత పరిసరాల ప్రాధాన్యత దృష్టిలో ఉంచుకొని తీరప్రాంత పర్యావరణాన్ని, పర్యావరణ వ్యస్థలను అభివృద్ధి కార్యకలాపాల ఒత్తిడి నుంచి సంరక్షించాలని మంత్రిత్వశాఖ పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 కింద కోస్తాతీర నియంత్రణ ప్రాంత ప్రకటనను 1991లో జారీ చేసింది.

ఈ ప్రకటన ఇంకా అమలులో ఉంది. సముద్ర ఆటుపోటులతో / అలలతో ప్రభావితమయ్యే నీటి వనరుల తీరంలో గల 100 మీటర్ల ప్రాంతాన్ని, తీర ప్రాంతంలో 500 మీటర్ల లోపున భూమి వియోగాన్ని క్రమబద్ధం చేసేందుకు, పరిరక్షించేందుకు దీన్ని ఉద్దేశించారు. ఈ ప్రకటన ద్వారా ఈ ప్రాంతంలో చేపట్టే అన్ని అభివృద్ధి కార్యకలాపాలను క్రమబద్ధీకరించాల్సి ఉంటుంది. దేశంలోని తీర ప్రాంతాన్ని ఈ ప్రకటనలో నాలుగు రకాలుగా వర్గీకరించారు. CRZ-I (పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతం), CRZ-II (నగరం లేదా అభివృద్ధి ఉన్న ప్రాంతం), CRZ-III (గ్రామీణ ప్రాంతాలు) CRZ-IV (అండమాన్, నికోబార్ లక్షదీవులు).

ఈ ప్రకటన 'CRZ –1991' ను అమలులో ఉన్న నాటి నుంచీ 25 సార్లు సవరించబడింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర సంస్థలు ఈ ప్రకటన CRZ–1991 అమలులో అనేక సమస్యలున్నాయని తెలిపాయి.

1991 ప్రకటన అమలులో ఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రిత్వశాఖ ఆచార్య ఎమ్.ఎస్. స్వామినాధన్ అధ్యక్షతన 2004వ సంవత్సరంలో నిపుణుల సంఘాన్ని నియమించింది. ఈ సంఘం ఫిబ్రవరి 2005లో నివేదికను సమర్పించింది. 1991 ప్రకటన స్థానే కోస్తా తీర నిర్వహణ ప్రాంతం (CMZ) ప్రకటన (2008) ముసాయిదాను వెలువరించాలని ప్రధాన ప్రతిపాదన చేసింది.

CMZ ప్రకటన 2008 జారీ అయిన తరవాత స్థానిక ప్రజల నుండి, మత్స్యకారుల నుండి అసంఖ్యాకంగా నివేదనలు వచ్చాయి. ఈ నివేదనల్లోని అంశాలను పరిశీలించేందుకు మంత్రిత్వశాఖ మరో నలుగురు సభ్యులతో ప్రొఫెసర్ ఎమ్.ఎస్ స్వామినాధన్ అధ్యక్షతన జూన్ 2009 లో సంఘాన్ని నియమించింది. ఈ సంఘం 'చివరి సరిహద్దు (ఫైనల్ ఫ్రాంటీర్)' పేరిట నివేదికను మంత్రిత్వశాఖకు 16-7-2009న అందించింది. (ఈ నివేదిక మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో ఉంది). దీన్ని ప్రభుత్వం అంగీకరించింది. CMZ 2008 ప్రకటనను తొలగించి, CRZ 1991 ను బలపరచాలన్నది ఈ నివేదికలో ప్రధాన ప్రతిపాదన. పై అంశాలను దృష్టిలో ఉంచుకొని స్వామినాధన్ కమిటీ నివేదికలోని ప్రతిపాదనల ఆధారంగా మరియు పర్యావరణ విద్యా కేంద్రం (CEE) నిర్వహించిన సంప్రదింపుల ఫలితాల ఆధారంగా మంత్రిత్వ శాఖ CRZ ప్రకటన (1991)ను దృఢపరిచేందుకు చర్యలను ప్రతిపాదిస్తోంది. దీని ద్వారా ప్రకటనలో అంశాలను సవరించడం / తొలగించడం / చేర్పడం చేయవచ్చు.

**పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ**

భారత ప్రభుత్వం

## CRZ ప్రకటన 1991లకు ప్రతిపాదిత సవరణల తాత్పర్యాంశాలు

CRZ సవరణ ప్రకటన 2010 ముసాయిదాను కింది విధంగా ప్రతిపాదించడం జరుగుతోంది.

I. **జల భాగాన్ని చేర్చడం :** 1991 నాటి ప్రకటనలో సముద్రంలో జలభాగాన్ని పరిధిలోకి చేర్చలేదు. కోస్తాతీర ప్రాంతాల ప్రయోజనాలను, సముద్ర జలాల జీవవైవిధ్యాన్ని గమనించి ఈ ప్రయోజనాల సమగ్రత నిమిత్తం దీనిలో సముద్ర జలభాగ ప్రాధాన్యాన్ని గుర్తించడం జరిగింది. 12 నాటికల్ మైళ్ళ సముద్ర ప్రాంతాన్ని, సముద్ర తరంగ ప్రభావిత ప్రాంతాన్ని CRZలో చేర్చడం జరిగింది.

II. **ప్రమాదాలను గుర్తించే వ్యవస్థను సమీక్షించాలి :** 1991 నాటి ప్రకటనలో సముద్ర మట్టం పెరుగుదల ప్రభావం వల్ల కలిగే కోస్తా ప్రమాదాలను పరిగణించలేదు. అలలు, తరంగాలు సముద్ర మట్టం పెరుగుదల, తీరరేఖలో మార్పు మొ॥ వాటి ఆధారంగా ప్రమాదాలను గుర్తించడం, నిర్మాణాలకు తగువిధంగా రక్షణ కల్పించడం, స్థానిక సముదాయాల ఆవాసాలకు రక్షణ సదుపాయాలు కల్పించడం మొ॥ చేర్చడం జరిగింది.

III. **కార్య ప్రణాళికల తయారీ :** 1991 నాటి ప్రకటనలో కాలుష్య నియంత్రణ విధానాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదు. రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాలకు చర్యా ప్రణాళికలు రూపొందించాల్సిందిగా ఆదేశించారు. నిర్దేశించబడిన కాలపరిమితిలో కాలుష్య కారకాలు, మురుగునీటి వసతి, ఘనపదార్థ వృథా, ట్రీట్ చేయని వృథా పదార్థాలను తగ్గించే అంశాలు ఈ కార్య ప్రణాళికలో ఉంటాయి. కాలుష్య సంబంధ కార్యకలాపాలకు అవసరమైన బడ్జెట్ కేటాయింపును రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంతాలు అందించాలి. ఆరు నెలలోగా కార్య ప్రణాళిక పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖకు చేరాలి. మంత్రిత్వశాఖ ఆమోదం పొందిన తరవాత అది అమలులోకి వస్తుంది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (CPCB) వారు అమలును పర్యవేక్షిస్తారు.

IV. **క్షయ కారక ప్రాంతాల వర్గీకరణ :** 1991 నాటి ప్రకటనలో తీరక్షయం గల ప్రాంతాలలో రేవుల అభివృద్ధి మరియు ఇతర తీరంలో అభివృద్ధి కార్యకలాపాల పై నియంత్రణను ప్రస్తావించలేదు. అధిక భాగం క్షయం మానవజనిత కార్యకలాపాల వల్లే జరుగుతోంది. కోస్తా తీరానికి జరుగుతున్న తిరుగులేని ప్రమాదాన్ని గమనించి, ప్రకటనలో సదుపాయం కల్పించి కోస్తాతీర ప్రాంతాన్ని 'అధిక క్షయ ప్రాంతం', 'మాధ్యమిక క్షయప్రాంతం', 'అల్ప క్షయ లేదా స్థిర తీర ప్రాంతం'గా వర్గీకరించారు. అధిక క్షయప్రాంతాలలో ఎటువంటి ప్రాజెక్టులను అనుమతించరు. మాధ్యమిక క్షయ ప్రాంతాలలో సమగ్ర EIA ద్వారా అనుమతిస్తారు.

V. **నూతన వర్గీకరణ విధానం :** సిఆర్‌జెడ్ ప్రకటనలో తీరప్రాంతాన్ని నాలుగు రకాలగా వర్గీకరించారు. CRZ-I (పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలు), CRZ-II (నగరం లేదా అభివృద్ధి చెందిన ప్రాంతాలు), CRZ-III (గ్రామ ప్రాంతాలు), CRZ-IV (అండమాన్, నికోబార్ లక్షదీవులు). సవరణల్లో

వీటినే పునర్వర్గీకరించి అయిదు ప్రాంతాలుగా విభజించారు. CRZ-I (పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతాలు), CRZ-II (నగరం లేదా అభివృద్ధి చెందిన ప్రాంతాలు), CRZ-III (గ్రామ ప్రాంతాలు) CRZ-IV (జల భాగాలు), సిఆర్‌జడ్-V (ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలు). అండమాన్, నికోబార్, లక్షదీవుల వంటి ద్వీపాల ప్రత్యేక పరిరక్షణకు 'ద్వీప పరిరక్షణ ప్రాంత ప్రకటన (మార్చి) 2010' ముసాయిదాను కల్పించారు. (ప్రస్తుతం దీనికి సలహాలు, అభ్యంతరాలను ఆహ్వానించడం జరిగింది).

VI. **ప్రత్యేక సందర్భాలు :** వైవిధ్యం, సామాజిక ఆర్థిక స్థితి గతులు, అభివృద్ధి ఒత్తిళ్ళు మొ॥ దేశంలో ఏ విధంగా ఉన్నా CRZ ప్రకటన ఏక రూప నియంత్రణ నియామావళిని వర్తింప చేస్తోంది. కొన్ని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దిగువ అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తోంది.

*i.* ***గ్రేటర్ ముంబయ్, నవీ ముంబయ్ :*** అధిక సాంద్రత జనాభా ఉండే కోస్తా తీర ప్రాంతాలలో ముంబయ్, నవీ ముంబయ్‌లు ఒకటి. వివిధ అభివృద్ధి కార్యకలాపాల విపరీతమైన ఒత్తిడికి తీర ప్రాంతం గురవుతూంటుంది. తీరప్రాంతం వెంబడే ఉన్న మురికి వాడల్లో ముంబయ్, నవీ ముంబయ్‌లోని అధిక జనాభా నివసిస్తూంటుంది. ఈ మురికి వాడలు పర్యావరణాన్ని కలుషితం చేయడంతోపాటు తీరరేఖ వెంబడి ఉండటం వల్ల ప్రమాదానికి గురయ్యే అవకాశం కూడా ఉంది. తీర ప్రాంతం వెంబడి 500 మీటర్లలోపు 136 మురికివాడలు ఉన్నాయి. ముంబయ్, నవీ ముంబయ్‌లకు తీరప్రాంతంలో మంచి మడ అడవులున్నాయి. అవి పర్యావరణ పటిష్టతకు హరిత మధ్యస్థంగా ఉపయోగపడుతున్నాయి. మొత్తం నగర నీటి మురుగు, కాలుష్యకాలు, పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు క్రీక్స్‌లోకి, సముద్రంలోకి పోతాయి. ఈ అంశాల వల్ల ముంబయ్, నవీ ముంబయ్‌లకు ప్రత్యేక మినహాయింపు కనబరచాలి. స్వామినాథన్ నివేదికలో ప్రతిపాదించినట్టు కొత్త CRZ ద్వారా కొన్ని నిర్దిష్ట ప్రాంతాలలో నిర్దిష్ట భవనాలను పునర్అభివృద్ధి చేయవచ్చు. గృహ వసతికి ప్రభుత్వ పెట్టుబడిని కల్పించడం ద్వారా సిఆర్‌జడ్ ప్రాంతాలలో నిర్మాణ ప్రాజెక్టులను ప్రయివేటు డెవలపర్ ఆధారంగా చేపట్టవచ్చు.

*ii.* ***కేరళ :*** విశిష్టమైన కోస్తా పర్యావరణం గల రాష్ట్రం కేరళ. ఉప్పునీటి కయ్యలలో 300 దీవులున్నాయి. ఈ దీవులన్నీ చాలామటుకు ఇరుకైన భూములున్న ప్రాంతాలే. మరువ్‌కాడ్, చల్లాకాడవు కండకడవు పుథండ్‌థోడ్, కన్నమల్లె, చెరియకడవు, కట్టి పరాంబిల్ మొ॥ అధిక జనసాంద్రత గలవి. ఈ ప్రాంతాలలో చ॥ కి.మీ.కి 2150 జనాభా నివశిస్తుంటారు. ఈ దీవులను CRZ-I లేదా CRZ-III గా వర్గీకరించాలి. CRZ-III లో 0-200 మీటర్ల మధ్య ప్రాంతాన్ని 'అభివృద్ధి సాధ్యంకాని ప్రాంతంగా' భావించాలి. ఈ ప్రాంతంలో నివసించే స్థానిక ప్రజలు రాష్ట్రాన్ని, మంత్రిత్వ శాఖకు తమ నివాస యూనిట్లు నిర్మాణానికి మినహాయింపు ఇవ్వమని కోరుతున్నారు. దీనికి సంబంధించి న్యాయ స్థానాల్లో ఎన్నో వ్యాజ్యాలు ఉన్నాయి. ఈ సమస్యలు దృష్టిలో ఉంచుకొని కేరళ విశిష్ట భౌగోళిక ప్రాంతంలో ప్రత్యేక వితరణతో అన్ని ఉప్పు నీటి కయ్యలలో 50 మీ. ప్రాంతాన్ని 'అభివృద్ధి సాధ్యంకాని ప్రాంతంగా' ప్రతిపాదించడం

జరుగుతోంది.

*iii.* ***సుందర్బన్లు, ఇతరంగా పర్యావరణ ప్రాధాన్యం ఉన్న ప్రాంతాలు :*** దేశంలోనే అతిపెద్ద మడ అడవి ప్రాంతం సుందర్బన్లు. ఈ జీవావరణంలో 5 లక్షల జనాభా నివసిస్తూ ఉంది. సముద్ర మట్టం పెరుగుదల సుందర్బన్లను ప్రభావితం చేస్తోంది. అవస్థాపన (నిర్మాణ) వసతుల కొరత స్థానికులకు అనేక కష్టాలు తెస్తున్నాయి. సుందర్బన్లకు సమగ్ర యాజమాన్య పథకం ప్రతిపాదించి కంబత్ ప్రాంతం, ఇతర మడ అడవి ప్రాంతాలకు – కచ్ ప్రాంతం (గుజరాత్) మాల్వన్, వాసాసి – మనోరీ (మహారాష్ట్ర) ఆచ్రా రత్నగిరి, కార్వార్, కుందాపూర్ (కర్ణాటక), వెంబనాడ్ (కేరళ) బితార్‌కనిక (ఒరిస్సా), కారింగా తూర్పుగోదావరి, కృష్ణా (ఆంధ్రప్రదేశ్) మొ॥వాటికి విస్తరించాలని భావిస్తోంది. వీటిని సంక్షోభ దుర్బల కోస్తాతీర ప్రాంతాలుగా (CVCA) ప్రకటించి స్థానికులతో సంప్రదించి సమగ్ర నిర్వహణ పథకం తయారు చేయాలనుకొంటోంది.

*iv.* ***గోవా :*** మొత్తం గోవా రాష్ట్రాన్ని మూడుగా విభజించాలి. తీర సమతలం, మధ్య ఎగువ ప్రాంతం, పశ్చిమ కనుమలు. ఎగువ ప్రాంతాలు పశ్చిమ కనుమలకు దగ్గరగా ఉండి ప్రస్తుతం గనుల తవ్వకం కార్యకలాపాలలో నిమగ్నమయ్యాయి. పశ్చిమ కనుమల పూర్తి ప్రాంతం జీవవైవిధ్యం ఉన్నదిగా భావించి వన్యప్రాణి పరిరక్షణ చట్టం 1972 ప్రకారం సంరక్షించబడుతుంది. కాబట్టి గోవాకు విడిగా ప్రత్యేక సదుపాయాలు కల్పించి తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ, సుస్థిరాభివృద్ధికి కఠినమైన నియమావళి, యంత్రాంగం రూపొందించాలి. ఇక్కడి జనాభా సంప్రదాయ వృత్తులుగా మత్స్యకారం, ఇతర సంబంధిత కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి మౌలిక అవస్థాపనవసతులు కల్పించాల్సి ఉంటుంది.

**VII.** **కొన్ని జీవావరణ రిజర్వ్‌లకు ప్రత్యేక వితరణలు :** ఈ జీవావరణ రిజర్వ్‌లో సుందర్బన్లు, చిల్కా, మన్నార్ అఖాతం, పిచ్చావరం, భితర్‌కనికలో చెప్పుకోదగ్గ జనసంఖ్య ఉంది. 1991 ప్రకటనలో ఈ ప్రాంతాలు CRZ-I (i) కి చెందినవి కాబట్టి అన్ని అభివృద్ధులకు పరిమితులు విధించారు. కొన్ని మౌలిక అవస్థాపన వసతుల కల్పనకు సుందర్బన్లను మాత్రం మినహాయించారు. ఈ వితరణను ఇతర జీవావరణ ప్రాంతాలకు విస్తరించాలని భావిస్తున్నారు.

**VIII.** **ముంబయ్ మడ అడవుల రక్షణకు ఆధార రోడ్ల నిర్మాణం :** CRZ-II కింద వర్గీకరణ పొందిన కొన్ని నగర ప్రాంతాలలో విస్తృత మడ అడవులున్నాయి. ప్రత్యేకించి ముంబయ్, నవీముంబయ్, గోవా మొ॥ ప్రాంతాలలో ఇవి ఎక్కువ. నగర అవస్థాపన వసతుల విస్తరణతో ఈ మడ అడవులు క్రమేపీ నశిస్తున్నాయి. ప్రత్యేకించి రోడ్ల విస్తరణతో ఇది జరుగుతోంది. ఎన్నుకోబడిన ఆధారంపై కొంత ఎత్తులో రోడ్లను వేయడానికి సవరణలు చేయడం ద్వారా మడ అడవుల రక్షణతో పాటు అలల ప్రవహాన్ని నిరోధించవచ్చు. అయితే CRZ-II ప్రయోజనాలను ఈ రోడ్ల నుండి భూమి వైపుకి ఉండే భాగానికి విస్తరించలేం.

**IX.** **అనుమతి మంజూరుకు ఆఖరు తేదీలు :** అనుమతించిన కార్య కలాపాలకు తగిన మంజూరు విధానాలను CRZ ప్రకటనలో పొందుపరచలేదు. అందువల్ల ప్రజలకు / ప్రాజెక్టు కార్యకలాపాలకు కష్టాలు ఎదురవుతున్నాయి. పైగా అనుమతి మంజూరుకు ఎటువంటి కాలవ్యవధి నిర్ణయించలేదు. ఈ సమస్య పరిష్కారానికి విధానాలను కల్పించి, పత్రాలను / అధ్యయనాలను / నివేదికలను సూచించి మంజూరుకు కావలసిన దరఖాస్తు ఫార్మ్‌ను ప్రకటించడం జరిగింది. రాష్ట్ర కోస్తా తీర ప్రాంత నిర్వహణ సంస్థ వారు ప్రాజెక్టును ఆమోదించే స్థిరకాలపరిమితి (అన్ని సమాచారాలు అందిన తేదీ నుంచి 45 రోజులు) (మంత్రిత్వ శాఖ / రాష్ట్ర ప్రభుత్వ మంజూరుకు 60 రోజులు) నిర్ణయించడం జరిగింది.

**X.** EIA **2006 ప్రమాణాలకు సామరస్యంగా మంజూరీ ప్రక్రియ :** 1991 నాటి ప్రకటన ప్రకారం గృహ వసతి ప్రాజెక్టు రూ. 5 కోట్లకు తక్కువ గలవి రాష్ట్ర స్థాయిలోనూ, రూ. 5 కోట్లకు మించినవి మంత్రిత్వశాఖలోనూ మంజూరు అయ్యేవి. అయితే దీనికి ఎటువంటి శాస్త్రీయ ప్రాతిపదిక లేదు. కొత్త నియమావళి ప్రకారం EIA 2006లో పాటించే విధానం పాటించబడుతుంది. అంటే దీని ప్రకారం 20,000 చ॥ మీటర్లను మించి వైశాల్యం ఉన్న గృహ వసతి ప్రాజెక్టులకు సంబంధిత CZMA సిఫార్సులతో EIA ప్రకటన 2006 ప్రకారం ఆమోదం లభిస్తుంది. (రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా సంఘం ద్వారా). 20000 చ॥మీటర్లలోపు వైశాల్యంగల గృహవసతి ప్రాజెక్టులకు సంబంధిత రాష్ట్ర కోస్తా తీర ప్రాంత నిర్వహణ సంస్థ ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ ఏజన్సీలు – నగర విభాగం లేదా పంచాయితీలు ఆమోదం తెలుపుతాయి.

**XI.** **అనుమతి అనంతరం పర్యవేక్షణ :** ప్రాజెక్టు మంజూరీ అనంతర పర్యవేక్షణకు అంత ప్రాధాన్యం ఇవ్వలేదు. పర్యవేక్షణ విధానాలు, పారదర్శకత, షరతుల అమలుకు తగిన నిబంధనలను చేర్చడం జరిగింది.

**XII.** **అమలుకు కొత్త సదుపాయాలు :** 1991 ప్రకటనలో అమలుకు తగినంత ప్రాధాన్యం కల్పించలేదు. ప్రతిపాదిత సవరణల్లో అవసరమయిన సదుపాయం కల్పించి, కాలపరిమితి క్రమంలో అన్ని ఉల్లంఘలను గుర్తించి CMZAల ద్వారా చర్యలను చేపట్టాలి. పర్యావరణ (పరిరక్షణ) చట్టం 1986 ద్వారా దత్తమైన అధికారాలలో ప్రత్యేకించి రాష్ట్ర కోస్తా తీర ప్రాంత నిర్వహణ సంస్థ (SCZMA) జాతీయ కోస్తా తీర ప్రాంత నిర్వహణ సంస్థ (NCZMA)లకు సవరణలను సూచించడం జరుగుతుంది.

**XIII.** **కోస్తాతీర ప్రాంత నిర్వహణ ప్రణాళికల తయారీ :** మ్యాపింగ్ విధానాలకు, పటాల స్కేలింగ్, విధానాలు, సమీక్షా పద్ధతులు, క్షేత్ర వాస్తవాంశాలు మొ॥ వాటికి మార్గదర్శకాలు 1991 నాటి ప్రకటనలో లేవు కాబట్టి ఎటువంటి ప్రణాళికలు తయారు కాలేదు. దీనివల్ల స్థానిక సముదాయాలకు సమస్యలెదురయ్యాయి. న్యాయ స్థానం ఉత్తర్వు తే. 27.9.96కు అనుగుణంగా రాష్ట్రాల ద్వారా కోస్తాతీర ప్రాంత నిర్వహణ పథకాల తయారీ విధానాలకు మార్గదర్శకాలు సూచించబడ్డాయి. CZMP ప్రణాళికలు రూపొందించని రాష్ట్రాలు లేదా వాటిని తయారు చేసేందుకు తగిన వసతులు లేని రాష్ట్రాలకు మంత్రిత్వ శాఖ, 'జాతీయ కోస్తా తీర ప్రాంత సుస్థిర నిర్వహణ సంస్థ' ద్వారా మరియు ప్రఖ్యాతి పొందిన శాస్త్ర సంస్థల సహాయంతో, సాంకేతిక, ఆర్థిక సహకారంతో ప్రణాళికలు రూపొందిస్తోంది.

# పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వం

**XIV.** **పునరావృతం తొలగింపు :** కోస్తా తీర ప్రాంత నియమావళి ప్రకటన 1991లో పర్యావరణ ప్రభావ అంచనా (EIA) ప్రకటన 2006లోని అనేక అంశాలు పునరావృతం అవుతూ ఉన్నాయి. ఇవి అనుమతి విధానాలకు ప్రతి బంధకాలుగా మారి మాటిమాటికీ తిప్పేవిగా ఉన్నాయి. EIA ప్రకటనలో ప్రాజెక్టుల అనుమతికి ముందుగా సంబంధిత రాష్ట్ర కోస్తాతీర ప్రాంత నిర్వహణ సంస్థ CMZA సిఫారసులు తీసుకోవటం జరుగుతుంది. EIA ప్రకటన పరిధిలోకి రాని ప్రాజెక్టులకు, EIA అనుమతి అవసరం లేకున్నా వాటికి CRZ అనుమతి ఇస్తుంది.

**XV.** **మత్స్యకారులకు వసతి :** మత్స్యకారులు ఎదుర్కొంటున్న కష్టాలను / సమస్యలను దృష్టిలో ఉంచుకొని చేపలు ఎండబెట్టే స్థలాలు, వేలం హాళ్ళు, వలల బాగు చేసుకునే ప్రాంతాలు సంప్రదాయ ఓడ నిర్మాణ స్థలాలు, మంచు క్రషింగ్ యూనిట్లు, చేపల క్యూరింగ్ వసతులు మొ॥ మౌలిక వసతులను అభివృద్ధి రహిత ప్రాంతాల్లో (సిఆర్‌జడ్–III) కల్పించాలని ప్రతిపాదించడం జరిగింది.

**XVI.** **వెబ్‌సైట్ కల్పన, నిర్వహణ :** CZMA కార్యకలాపాల పారదర్శకత కోసం వారు ఒక వెబ్‌సైట్‌ను కల్పించాలని దానిలో అజెండాలు, నిర్ణయాలు, ఆమోదించిన అంశాలు, అనుమతి పత్రాలు, ఉల్లంఘనలు, తీసుకొన్న చర్యలు, న్యాయస్థానం దావాలు మొ॥ ఉంచాలని భావిస్తోంది.

**XVII.** **మెరుగయిన భాష :** 1991 ప్రకటనను చదువరులకు సులువుగా ఉండి, అందరికీ అర్థమయ్యేలా రూపొందించడం జరిగింది.